ఫలించని త్యాగం!!

* రచన: శ్రీ తమ్మిశెట్టి రామారావు *

అమావాస్య చీకటిరాత్రి. కన్ను పొడుచుకున్నా' ఆకాశాన్ని పొడుపుచుక్క కానరావడంలేదు. ఆ పల్లెటూరికి విద్యుద్దీపాలులేవు. పంచాయితిబోర్డు ధర్మమంటూ వెలిగించిన గ్రుడ్డిదీపాలు పెందలాడే పడుకున్నాయి. ఆ వూరికి చివర వూర్తి గుడిసెలో మాత్రం గోరంత దీపం వెలుగుతూ మిళుకు, మిళుకు అంటున్నది. ఆ నిశీథిలో కీచురాళ్ళధ్వనులు, పొట్టినక్కల అరుపులు, వూరకుక్కల మొరుగులు తప్ప మరొకటి వినిపించుట లేదు.

ఒక్కసారి వులిక్కిపడి లేచింది రత్తాలు. పక్కలో బుల్లోడు మూల్గుతున్నాడు. ఒంటిమీద చెయ్యేసింది. చెయ్యి కాలిపోతున్నాది. బుల్లోడికి పొద్దుటికంటే జరం ఎక్కువైపోయింది. అందుకే ఒంటిమీద తెలివిలేకుండా మూల్గుతున్నాడు. ఇంట్లో బుల్లోడి మూల్గులు, బయట కుక్కల అరుపులు. గుడిసెమీదనుంచి, తీతుకపిట్ట అరుస్తూ పోయింది. రత్తాలు గుండెజల్లుమంది. మాయదారిపిట్ట, దాని అరుపువింటుంటే రత్తాలుకి భయం, ఆందోళన కలుగుతున్నాయి. అదునికి మారయ్య యింట్లో లేడు.

మారయ్య రత్తాలు పెనిమిటి. మారయ్య మంచోడు. ఆడి నీతీ నిజాయితీని సూసే రత్తాలు ఆడిని మనువాడినాది. వున్నవూళ్లో గడవకమారయ్య పట్నం పోయి రిక్షాబండి తోలుతున్నాడు. మొన్న పట్నం పోతూ, పోతూ, 'బుల్లోడిని జాగర్తగా చూసుకోయే రత్తీ! మళ్ళీ వొచ్చేటప్పుడు ఆడికి నబ్బరు బొమ్మలుకొని తెత్తాను' అని మావ మరీ మరీ సెప్పిపోనాడు. బుల్లోడికి జరమని మావతో సెప్పమని ఆ నారిగోడితోటి పొద్దిటే సెప్పింది. దొంగ సచ్చినోడు చెప్పిండో, లేదో. ఆడుసెప్పితే మావ రెక్కలు కట్టుకొని వాలడూ? రత్తాలు మనసు ఎనకముందులాడుతోంది.

బుల్లోడి పరిస్థితి సూస్తుంటే రత్తాలు గుండె నీరైపోతున్నది. ఒక్కగానొక్క నలుసు. ఆడంటే దానికి పంచప్రాణాలు. ఆణి బతికించుకోవాలంటే ఆ వూళ్లో డాక్టరేరు బాబు ఒక్కడే వున్నాడు. పైకి మంచోడిలా కనిపిస్తాడు, కాని చాన సెడ్డోడు. పైసాకి కక్కుర్తిపడే మనిషి. పైగా అందమైన ఆడోళ్ళనిచూస్తే ఆడికి తిక్కరేగుద్దు. ఆడిమాటలు వినుకుంటే రత్తాలుకి ఒళ్లు గగుర్పొడించింది.

ఒకసారి మావతెచ్చిన గళ్లసీర కట్టుకొని ఆ ఈదంటే ఎళుతుంటే ఆడాక్టరేరు బాబు ఎదురైయుండు. 'ఏమే! రత్తాలు ఈ రోజు పోకు జమాయించావు. ఏమిటిసంగతి' అని పలకరించాడు. ఆ మాటలకి తనకి కంపరం పుట్టుకొచ్చింది. సిగ్గుతో ముడుసుకుపోయి మాటాడకుండా పోతుంటే, ఓర సూపులు ఇసురుతూ, కొరుక్కుతినేసేలా సూస్తుండి పోయిండు. ఆ సంగతి ఇప్పుడికి తనకి గుర్తున్నది.

పోనీ బుల్లోణ్ణి సూపిద్దామంటే అర్ధరాత్రి. అందులో తను ఆడకూతురు. తన కాడ పైసానేదు. మారయ్య పెట్టినబత్తెం ఏమీ మిగలనేదు. ఏటి సెయ్యాలోపాలు పోనేదు రత్తాయికి. బుల్లోడు కన్ను తెరసేదు. మాటి మాటికీ ఆడి మూలుగులు మరీ ఎక్కువై పోతున్నాయి.

తనకి భయం ఎస్తుంటే, పక్కింటి సూరయ్యతాత కాడ కెళ్ళి బుల్లోడి సంగతి సెప్పింది. సూరయ్య తాత వొచ్చి నాడి సూసిండు. 'పరవా నేదులే రత్తీ! ఆడికేం పరవా నేదు. నే నున్నానుగా, కాని నువ్వు ఎంటనే డాక్టరేరు బాబుకాడ కెళ్ళి, కాళ్ళ, యేళ్ళపడి బతిమాలి తీసుకరా. భయపడ మాకు.! అని సూరయ్య తాత రత్తాలుకి ధైయిర్యం సెప్పిండు. సూరయ్య తాతే పెద్దదిక్కు కాబట్టి, ఆతడి ఆజ్ఞప్రకారం రత్తాలు, దేవుడిమీద భారం వేసి బయలుదేరింది.

కొంచెం దూరం రాబోసరికి పిడుగుల్లాంటి చినుకులు పడ్డం మొదలెట్టాయి. అయినా రత్తాలు మళ్ళలేదు. మరో నాలుగడుగులు ఎయ్యబోయేసరికే పెళ పెళమని వురుములతో వానసుట్టేసింది. రత్తాలు పరుగెత్తు[illegible] దారి కనబడ్డంలేదు. వుండుండి పెద్దమెరుపు మెరుస్తున్నది. ఆ మెరుపులో దారి కనబడి మటుమాయమై పోతున్నాది.

తలుపులు టకటక కొట్టిన శబ్దం. డాక్టర్ సురేష్‌కి మెళుకువ వచ్చింది. ఎవరబ్బా యింతరాత్రివేళ తనగురించి వచ్చారు అనుకొంటూ లేచి, లైటు పెద్దది చేసాడు. వచ్చి

తలుపులు తెరిచాడు, కళ్ళ ఎదుట రత్తాలు కనబడింది. మెదడులో ఏదో అలోచన స్ఫురించింది. రత్తాలు తడిసి పోయి వుంది. ఆయాసంతో రొమ్ములు క్రిందికి, మీదికి ఆడుతున్నాయి. ఒంటిమీద బట్ట శరీరాన్ని అతుక్కు పోయివుంది. అవయవ సౌష్ఠవం కొట్టివచ్చినట్టు కనబడు తోంది.

ఏం రత్తాలు? ఇంత వేళప్పుడు వచ్చావు. ఏం కావాలి? అంటూ నిద్ర మత్తులోంచి తేరుకొని కొంటెగా చూస్తూ పలకరించాడు. ఆ...ఏం లేదు బాబు. మా బుల్లోడికి పొద్దుటినించి జరం. రాను...రాను ఎక్కువై పోనాది. తమ రెలాగైనా దయచేసి వొచ్చి, మాబుల్లోణి బతికిం చండి బాబూ! తమరి రుణం ఎలాగైనా సరే తీర్చుకుం టాను.

ఆ ..దానికేం లెద్దూ. నువ్వేమీ భయపడ నక్కర లేదు. వెంటనే నయమై పోతుంది. ఆ...బయటే నిలు చుండి పోయావేం. పైగా వర్షంలో తడిసివచ్చినట్టు న్నావు. ఇలారా! ముందు ఈ టవల్‌తో తల తుడుచుకో మందులు సిద్ధం చేస్తాను. రత్తాలు గదిలోనికి వచ్చింది. సురేషి తలుపు గడియవేసాడు.

రత్తాలు కంగారుపడి. ఏంటి బాబుగోరు తలుపులు మూసేసినారు. ఎవరైనా చూసే ఏమనుకుంటారు?. అంది. మరేమి పరవాలేదు రత్తాలు, జల్లుకొడుతోంది. అయినా మా ఆవిడ యింట్లో లేదులే. నీవేమీ భయపడకు.

చూడు రత్తాలు, నీ కొడుకుని బ్రతికించే పూచీనాది. నీ కొడుకు గురించి బెంగపెట్టుకోకు. నా కోర్కె తీర్చా వంటే, వెంటనే నీ కొడుకుదగ్గరికి వస్తాను. మందులికి నీవేమీ డబ్బు యివ్వక్కరలేదు, చాన్నాళ్ళనుంచి నీమీద నాకు కోరిక వుంది. ఏమంటావు?

బాబూ! అయ్యేమి మాటలు? పరాయి ఆడదాన్ని అలా అనకూడదు. మీకు ధర్మంకాదు. దయచేసి నాబు ల్లోడిని బతికించండి. నా చర్మం వొలిసి మీకు సెప్పులు కుట్టిస్తాను. మీ రుణం తీర్చుకుంటాను. మా మావ వూళ్ళో లేడు. దయచేసి నాకొడుకుని రచ్చించండి.....రత్తాలు జీరబోయిన గొంతుకతో అంది.

రత్తాలు. నీ కొడుకుని రక్షిస్తానన్నానుగా...ముందు నాకోరిక చెల్లించు రా. అంటూ రత్తాలుని అందుకొని గట్టిగా కౌగలించుకున్నాడు సురేష్.

రత్తాలు విదిలించుకో బోయింది. కాని సురేష్ కబంద హస్తాలనుండి కదల లేకపోయింది. సురేష్ అందిన చోటెల్లా ముద్దులు పెట్టుకొంటున్నాడు.

మావకు అన్యాయం చేస్తున్నానని మదన పడింది మొదటరత్తాలు. కాని మనసు మార్చుకుంది. తన బుల్లో డికోసం, తన శరీరాన్ని త్యాగంచేస్తున్నది రత్తాలు. బుల్లోడిచూలులు చెవులకు వినుపిస్తున్నట్లున్నాయి. ఆణ్ణి బతికించుకోలేని తన బతుకెందు కనుకుంది. సురేష్ కోరిక చెల్లించింది. అప్పటికే వాన వెలిసిపోయింది.

రత్తాలు సురేష్‌ని వెంటబెట్టుకొని వెళ్ళేసరికి సూరయ్య తాత గుడిసె ముందు నిల్చున్నాడు. రత్తాలు గబగబ వచ్చి, తాతా! బుల్లోడికి ఎలాగుంది అశ్రుపూరిత నయనా లతో.

ఏంటి! 'రత్తీ యింతా లసించేవు. బుల్లోడి పరిస్థితి చెయ్యిదాటి పోనాది. కళ్ళంటనీళ్ళు పెట్టుకొంటూ అన్నాడు' సూరయ్య తాత.

సురేష్ గబగబా గుడిసెలోనికి వెళ్ళి పరీక్షించాడు బుల్లోణ్ణి అప్పటికే గొడిగట్టిన దీపం ఆరిపోయింది.సురేష్ విభ్రాంతి చెందాడు. రత్తాలు బుల్లోడికి ఎలా గుందని సురేష్‌ని కంగారు, కంగారుగా అడిగింది. సురేష్ పెదవి విరిచాడు. బుల్లోడు చచ్చిపోయాడన్నాడు. అంతే

Regd. Trade Mark

No, 162919 and 258010

మాహృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!

ఫోన్ : 2217 తంతి : "డౌటెక్స్"

డౌటెక్స్ కంపెనీ

(ఉత్పత్తిదారులు, రవాణాదార్లు)

బెడ్ షీట్స్-టవల్స్, ధోవతులు, టర్కీ జక్కార్డ్ టవల్సు మొదలైనవి, చేనేత బట్టలు మరియు నూలు వ్యాపారస్తులు,

నెం, 14, మహల్ 2 వ వీధి మధురై (S. I.)

రత్తాలు, కెవ్వున కేక వేసి బుర్రోడిమీద పడిపోయింది. సూరయ్య తాత వూరడించబోయి రత్తాలుమీద చెయ్యి వేసాడు. రత్తాలు కదలలేదు, మెదలలేదు. సూరయ్య తాతరత్తాలు పరిస్థితికి వస్తుపోతూ, 'డాక్టరు బాబూ! రత్తాలుకి ఏమైనాదో సూడండీ. అంటూ ప్రాధేయ పడుతున్నాడు.

సురేష్ కళ్ళంట నీళ్ళు సుడులా తిరుగుతున్నాయి. సూరయ్య తాత కేమని చెప్పగలడు. శీలం పోగొట్టుకున్న రత్తాలు ప్రాణంకూడా పోగొట్టుకున్నదని ఎలా చెప్పగలడు. దీనికంతకీ కారణం తనేనని ఎలా చెప్పగలడు. మూగబోయిన రత్తాలుని వదలి భారంగాగుడిసె బయటకు నడిచాడు డాక్టరు సురేష్. సూరయ్యతాత కొయ్యిలా నిలబడిపోయాడు.

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆదారపడునవి.
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో :—
లోధ్ర
♦
గర్భపోషణకు, సుఖప్రసవమునకు :—
గర్భ రక్షక
♦
వేవిళ్ళకు మలబద్ధకమునకు :—
"మాదీఫల" రసాయనం
♦
ప్రసవానంతరం బలమునకు
క్షీరవృద్ధికి :—
సౌభాగ్య శొంఠి
♦
70 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు.
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మదరాసు-14
ఏజెంట్లు :
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.

మానవత్వంలేని మనుష్యులు

♦

* రచన: "రత్నమాల" *

♦

'గుడ్ మార్నింగ్ సత్యనారాయణ.'

గుడ్ మార్నింగ్, ఒకరికొకరు విష్ చేసుకుంటూ బృందావనం గార్డెన్ వేపు నడిచేరు మిత్రులిద్దరు. ఎప్పుడూ హుషారుగా వుండే సత్యం ఆరోజు ఎందుకో తెలియని బాధతో కమిలిపోతున్నట్లు అతని ముఖవర్చనులు తెలుపుతున్నాయి.

గార్డెనులో ఇద్దరు ఒక బెంచీమీద కూర్చున్నారు. వారిద్దరిమధ్య నిశ్శబ్దం ప్రళయ తాండవం ఆడుతున్నది. ఆ నిశ్శబ్దాన్ని భరించలేక పోయాడు రమాకాంత్. నిశ్శబ్దాన్ని చీల్చివేసూ ఏరా నారాయణా అలాగున్నావు.

అబ్బే! ఏం లేదురా! అంటూ చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

లేదు, నారాయణా! నువ్వు ఏదో దాచుకోవాలని ప్రయత్నిస్తున్నావు. కానీ లాభంలేదు, ఈరోజు నీముఖంలో స్పష్టంగా విషాధా రేఖలు గోచరిస్తున్నాయి. ఏదేనా బాధకలిగినప్పుడు ఒకరితో చెప్పుకుంటే కొంత మనఃశాంతి కలుగుతుంది. నాతో చెప్పు నారాయణా, నాకు వీలయితే నా శాయశక్తులా నీకు సహాయంచేస్తాను.

రమాకాంత్! పూర్వం సీతాదేవి ఎన్నోకష్టాలు పడ్డాదని మన పురాణాలు చెప్పబడ్డాయి, కానీ కలికాలం అవటంచేత ఒక ఉత్తమ ఇల్లాలు ఎస్త్రీ పడని బాధలు పడుతున్నాది. పాపం ఆమెను ఆ కూపనరకం నుండి ఎలా తప్పించాలో అంతు చిక్కటంలేదు. ఒరేయ్! వాళ్ళ ఇంట్లో ఉన్నవాళ్లు 'మానవత్వం లేని మనుష్యులు, దుర్మార్గులు, రాక్షసులు. ప్రియాలోలులు వాళ్లకు అన్నా, చెల్లి అన్న తారతమ్యం కూడా లేదు ఆమెను ఆ నరకంనుండి తప్పించక పోతే నిండుప్రాణం కూడా తియ్యటానికి వెనుకాడని దుర్మార్గులు. అలా జీవితం అవటానికి కారణం నువ్వు వింటే ఎంతో ఎంతో బాధపడతావు.

చెప్పు నారాయణా! పాపం అటువంటి వాళ్ళను రక్షించటమే మన కర్తవ్యం. ఆమె జీవిత గాథ నేను కూడా వింటాను చెప్పు.

చెబుతాను వినరా! మొదట ఈ లెటర్ చదువు అంటూ జేబులోంచి వుత్తరం తీసి ఇచ్చేడు. నారాయణ,